క్లుప్తంగా

శారదామాతకు స్వర నీరాజనం



నల్లకుంట: శివం రోడ్డు సిండికేట్ బ్యాంక్ సమీపంలోని శ్రీ సరస్వతి సంగీత విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా జ్ఞాన సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంగీత విద్యాలయం ప్రిన్సిపాల్ గురువారం రాత్రి పంచశత వీణాగాన రత్న పోపూరి శ్రీనివాస శర్మ నేతృత్వంలో సరస్వతీ మాతకు స్వర నీరాజనం అర్పించారు. సంగీత విద్యాలయ అధ్యాపకులు యశస్విని, తేజస్విని, సంగీత విద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ షెడ్డు నిర్మాణానికి విరాళం



అంబర్‌పేట్: అంబర్‌పేట మహంకాళి ఆలయ అభివృద్ధికి ఓ దాత ముందుకొచ్చాడు. పోచమ్మ బస్తీకి చెందిన మోర నర్సింగ్‌రావుము దిరాజ్, అరుణ దంపతులు ఆలయం షెడ్డు నిర్మాణానికి రూ. లక్ష నగదును శుక్రవారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. షెడ్డు నిర్మాణానికి ఈ విరాళాన్ని వినియోగిస్తామని కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు గడ్డం శ్రీధర్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, సుధాకర్ తదితరులున్నారు.

ప్రతిభా పురస్కారాల అందజేత



చిక్కడపల్లి: బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళావేదికలో ప్రతిభా పురస్కారాల బహూకరణ సభ వేడుకగా జరిగింది. ముఖ్య అతిథిగా విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్ పాల్గొని వివిధ రంగ ప్రతిభావంతులకు పురస్కారాలు అందజేశారు. వీరభోగ వసంతరాయలు, నంది అవార్డు గ్రహీత దామరపల్లి నర్సింహ్మారెడ్డి, సత్యనారాయణ ఆచార్య, దైవజ్ఞశర్మ, విక్కీ మాస్టర్ పాల్గొన్నారు.

ఓయూకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్ర బడ్జెట్‌లో ఓయూకు ప్రత్యేక నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్ట్స్ కాలేజీలో సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పడిన నాటి నుంచి ఓయూకు భారీగా నిధుల కోత విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పై అధికంగా ఫీజుల భారం మోపి ఫెలోషిప్‌లను తగ్గించారని పేర్కొన్నారు.పీజీ విద్యార్థులకు రూ.3000, పీహెచ్‌డీ విద్యార్థులకు రూ.10 వేల ఫెలోషిప్ అందచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ ఎదుట ప్రదర్శన చేట్టారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సుమంత్, స్వాతి, వెంకటేష్, ప్రశాంత్, భువన, శ్రీవాణీ, సింధు, సాయి, సంపత్, శివ, దిలీఫ్, మణికంఠ, శశాంక్, శ్వేత, సోనియా, సంజన తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ అర్హత మార్కులను తగ్గించండి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పీహెచ్‌డీ ప్రవేశాలకు అర్హత మార్కులను తగ్గించాలని విద్యార్థి నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్ట్స్ కాలేజీ న్యూసెమినార్ హాలులో జరిగిన ఓయూ విద్యార్థుల రౌండ్‌టేబుల్ సమావేశంలో తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, ఓయూ అధ్యాపకులు ఇటికాల పురుషోత్తం, టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ ఓయూ చదివే అత్యంత పేద విద్యార్థులకు పరిశోధన విద్యను దూరం చేయవద్దనాన్నరు. అర్హత మార్కులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 15, ఓసీ విద్యార్థులకు 20 మార్కులకు తగ్గించాలని అధికారులను కోరారు. ఓయూ న్యాక్ ఎ–ప్లస్ గుర్తింపు గల వర్సిటీ అయినందున అర్హత మార్కులను తగ్గించుకోనె అవకాశం ఉందన్నారు. గతంలో పీహెచ్‌డీ ప్రవేశాలకు అర్హత మార్కులు తగ్గించారని ఈ సందర్భరంగా గుర్తు చేశారు. అర్హత మార్కులను తగ్గించకుంటే పోరాటాలు కొనసాగిస్తామని ఓయూ విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు.

ఆకట్టుకున్న బాలోత్సవం



వివిధ వేషధారణలో బాలలు



నృత్యం చేస్తున్న బాలికలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ బాలోత్సవం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పిల్లల జాతర– 2023 బాలోత్సవం ఆకట్టుకుంది. శుక్రవారం నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఏకపాత్రాభినయం, విచిత్ర వేషధారణ, సైన్స్ ఎగ్జిబిషన్, బతుకమ్మ సంబరాలు, పాటల పోటీలు, వకృత్వ పోటీలు, నృత్య పోటీల్లో పాల్గొని అలరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీ గేయరచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ మాట్లాడారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాలోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆటపాటల ద్వారానే పిల్లల్లో మానసిక వికాసం పెంపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ చైర్మన్ సీ.హెచ్.వేణుగోపాల్‌రెడ్డి, తెలంగాణ బాలోత్సవం అధ్యక్షులు భూపతివెంకటేశ్వర్లు, సినీనిర్మాత డాక్టర్ అనూహ్యారెడ్డి, ఎస్‌వీకే కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, మేనేజర్ బుచ్చిరెడ్డి, సామాజిక కార్యకర్త సుజావతి తదితరులు పాల్గొన్నారు.

హిందీ ప్రచార సభ డైరీ, కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

కాచిగూడ: హైదరాబాద్ హిందీ ప్రచార సభ హిందీ విద్వాన్‌కు శాశ్వత గుర్తింపు కొనసాగించేందుకు తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ రూపొందించిన నూతన డైరీ, కేలండర్‌లను మంత్రి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హిందీ భాషాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని హిందీ ప్రచార సభ సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, తెలంగాణ హిందీ ప్రచారసభ అధ్యక్షుడు గాంధీ, కార్యదర్శి సాధిక్ పాషా, ఏకేరాజు, కె.వెంకటేశ్వర్, నామ్‌దేవ్ వాగ్మోడ్, శివలింగం, కె.శ్రీకాంత్, మల్లేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ప్రధాని పరీక్షా పే చర్చ



అంబర్‌పేట: ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించిన పరీక్షా పే చర్చ కార్యక్రమం విస్తృతంగా జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని బాగ్‌అంబర్‌పేట్ కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మకుంట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ప్రధాని చెప్పిన అంశాలను విద్యార్థులకు చేరేలా తమవంతు కృషి చేస్తామన్నారు. బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, చుక్క జగన్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ: కాచిగూడలోని ఆర్.జీ.కేడియా కాలేజీలో ఏర్పాటు చేసి బిగ్ స్క్రీన్‌పై విద్యార్థులతో కలిసి స్థానిక కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్ తిలకించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ డీవీజీ కృష్ణ, బీజేపీ నేతలు శ్యామ్‌రాజ్, సంతోష్, సుభాష్ పటేల్, వాసు, దిలీప్, భీమ్‌రాజ్, మల్లికార్జున్, ఆర్.సంతోష్, రవియాదవ్ తదితరులున్నారు.

విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి



స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్తా

చిక్కడపల్లి: విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని హెచ్‌ఎండీఏ ఇంజినీరింగ్ విభాగం రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ శ్రీధర్ గుప్తా అన్నారు. శుక్రవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (ఆటపా) హైదరాబాద్ కార్యాలయంలో 45 మంది పేద విద్యార్థులకు రూ.3 వేల చొప్పున రూ. 1,35,000ల స్కాలర్‌షిప్‌లను అందజేశారు. సంస్థ కార్యదర్శి మడుపల్లి రవిగుప్తా, కోశాధికారి బద్రీనాథ్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, సంపత్, రమేష్, అశోక్, రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

'ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి'



మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేష్‌ముదిరాజ్

కవాడిగూడ: ముదిరాజ్‌లను బీసీ–డీ గ్రూప్ నుంచి బీసీ–ఏకి తక్షణమే చేర్చి జీవో నెంబర్ 15ను అమలు చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్‌ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ముదిరాజ్‌ల జేఏసీ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నిరాహారదీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. ముదిరాజ్‌లకు రూ. 5వేల కోట్లతో ప్రత్యేకంగా ముదిరాజ్ ఆర్థిక సహకార సంస్థను ఏర్పాటు చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీయువకులకు మత్స్య సహకార సొసైటీలో సభ్యత్వం కల్పించాలని పేర్కొన్నారు. ముదిరాజ్ జేఏసీ ప్రతినిధులు జగన్మోహన్‌ముదిరాజ్, శంకర్, లక్ష్మీనారాయణ, సుధాకర్, వినోద్, భూమయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఎంఐఎం పార్టీ వ్యవస్థాపకుడికి నివాళి



నివాళులర్పిస్తున్న ఎంఐఎం ఎమ్మెల్యేలు పాషాఖాద్రీ, మోజంఖాన్ తదితరులు

ముషీరాబాద్: ఎంఐఎం పార్టీ వ్యవస్థాపకులు బహదూర్‌యార్ జంగ్ 79వ వర్ధంతి కార్యక్రమాన్ని ముషీరాబాద్‌లోని దయారకమాన్ వద్ద ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆయన సమాధి వద్ద ఎంఐఎం పార్టీ నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఐఎం ఎమ్మెల్యేలు పాషాఖాద్రీ, మోజంఖాన్, కౌసర్‌మోహియుద్దీన్, ముంతాజ్ అహ్మద్‌ఖాన్, ఎమ్మెల్సీ రియాజ్, కార్పొరేటర్లు గౌసుద్దీన్, ఆజీజ్‌లు బహదూర్‌యార్ జంగ్ సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి బహదూర్‌యార్ జంగ్ నిరంతరం పని చేశారన్నారు. ఎంఐఎం పార్టీ నేతలు షరీఫ్, జాఫర్, ఇబ్రహీం తదితరులున్నారు.

వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు



అంబర్‌పేట: డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు, ఆక్రమాలకు పాల్పడేవారిని సహించేది లేదని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కార్పొరేటర్ మాట్లాడుతూ.. తన పేరుచెప్పి డివిజన్‌లో కొంతమంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు. ఎవరైనా వసూళ్లకు పాల్పడితే నేరుగా పోలీసులు లేదా తమకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. గోల్నాక డివిజన్ కార్పొరేటర్‌గా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని తాను దుర్వినియోగం చేయనని పేర్కొన్నారు.

స్వయం ఉపాధి పథకాలతో మహిళా సాధికారత

ముషీరాబాద్: స్వయం ఉపాధి పథకాలతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. రాంనగర్ వీఎస్టీలోని హై ఫ్యాషన్ బోటిక్‌ను ఎమ్మెల్యే ముఠాగోపాల్, రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారితో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మహిళా స్వచ్ఛంద ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జగన్‌చారి, బీజేపీ నేతలు రఘునాథ్, బీఆర్ఎస్ నాయకులు నవీన్, కాలనీవాసులు సత్యనారాయణ తదితరులున్నారు.

హాత్ సే హాత్ జోడోకు విశేష స్పందన

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'హాత్‌సేహాత్‌జోడో'కు విశేష స్పందన లభించిందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రకు మద్దతుగా ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని వీవీ గిరినగర్‌లో పార్టీ ముషీరాబాద్ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి అభిషేక్‌కెనడీ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాయకులు వెంకట్ సంగపాక, సురేష్ యాదవ్, నరేందర్‌యాదవ్, మజార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

ముషీరాబాద్: ప్రమాదకరంగా ఉన్న విద్యుత్‌వైర్లను తొలగించాలని రాంనగర్ కార్పొరేటర్ రవిచారి కోరారు. శుక్రవారం టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీజీఎం కె.నర్సింహ్మాస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ శ్మశానవాటిక పార్సిగుట్టలో హైటెన్షన్ వైర్లు ప్రమాదకరంగా ఉండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి వైర్ల సమస్యను పరిష్కరించాలని కోరారు.

సినీ నటి జమునకు నివాళి

నల్లకుంట: సీనియర్ తెలుగు సినీ జానపద తార జమున(86) మృతి పట్ల బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ప్రతినిధి సీహెచ్. మురళీకృష్ణ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆమె మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వివిధ బాషల్లో అనేక సినిమాల్లో నటించడమే కాకుండా అగ్రతారల పక్కన నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు.

అభినందన

చిక్కడపల్లి: ప్రణాళిక బద్ధంగా చదివితే సివిల్స్ సాధించడం సులభమవుతుందని సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ అధినేత, ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు బాలలత అన్నారు. శుక్రవారం రిప్లబిక్ డే వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరాజన్ చేతుల మీదుగా రాజ్‌భవన్‌లో ప్రతిభా అవార్డును అందుకున్న ఆమెను ప్రముఖ నాట్యగురువు పండిట్ అంజిబాబు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది ఐఏఎస్ అధికారులకు తన శిక్షణ ద్వారా తయారు చేసిన బాలలత మన ప్రాంతం వారు కావడం గర్వకారణమన్నారు.

వంజరి భవన్ భూమి పూజ ఆహ్వాన పత్రం ఆవిష్కరణ

లాలాపేట: తెలంగాణ వంజరి సంఘం ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్‌లో నిర్మించతలపెట్టిన వంజరి భవన్ భూమి పూజ కార్యక్రమాన్ని వచ్చే నెల ఫిబ్రవరి 4న నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు కాలేరు నరెందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరెందర్‌లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం తార్నాకలోని వంజరి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు.

సహజ వనరులను కాపాడుకోవాలి

నాగోలు: సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు గోరా శ్యామ్‌సుందర్‌గౌడ్, టీఆర్ఎస్ ఎల్‌బీనగర్ మాజీ ఇన్‌చార్జ్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్‌బీనగర్‌లో తెలంగాణ వనరుల పరిరక్షించాలని ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వనరుల దోపిడీని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే ఉద్యమాలు చేస్తామన్నారు. తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పల్లె వినయ్‌కుమార్, ఎల్‌బీనగర్ అధ్యక్షుడు కేవీ రంగారెడ్డి పాల్గొన్నారు.

దంత శుభ్రతపై దృష్టి సారించాలి



ఎమ్మెల్యే ముఠా గోపాల్, డాక్టర్ కార్తీక్‌కుమార్‌రెడ్డి తదితరులు

చిక్కడపల్లి: మన ఆరోగ్యంతో పాటు దంత పరిశుభ్రతపై కూడా శ్రద్ధ తీసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి వివేక్‌నగర్‌లో నూతన దంత్‌వేద్ డెంటల్ క్లినిక్‌ను డాక్టర్ కార్తీక్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దంతాల సంరక్షణకు తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపీ హోంశాఖ)గా ఆనందేశి విశ్వేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, భాస్కర్, ఎంబీ కృష్ణ, శంకర్‌ముదిరాజ్ తదితరులున్నారు.

దేవర కరుణాకర్ మృతి బీజేపీకి తీరని లోటు



నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

కాచిగూడ: గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ ఆకస్మిక మృతి బీజేపీకి తీరని లోటని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. పార్టీ అభివృద్ధికోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. బర్కత్‌పురాలోని బీజేపీ నగర కార్యాలయంలో శుక్రవారం సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీనేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు, బీజేపీ నేతలు చింతల రాంచంద్రారెడ్డి, దుగ్యాల ప్రదీప్‌కుమార్, ప్రకాష్‌రెడ్డి, పాపారావు, వెంకట్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌గౌడ్, పాండుయాదవ్, సురేందర్ రెడ్డి, పద్మావెంకట్‌రెడ్డి, మహాలక్ష్మి, రామన్‌గౌడ్, అమృత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

కాచిగూడ: విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సెంట్ మార్క్స్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులుగౌడ్ అన్నారు. గోల్నాక డివిజన్ నెహ్రూనగర్ స్కూల్‌లో నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను సాధిస్తారన్నారు.

'జగిత్యాల ఎమ్మెల్యే రాజీనామా చేయాలి'



చిక్కడపల్లి: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని చేనేత వర్గాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు డిమాండ్ చేశారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణిని వేధింపులకు గురిచేసి అవమానపరచడం వల్ల ఆమె తన పదవికి రాజీనామా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అని కూడా చూడకుండా వేదించి రాజీనామా చేయించారని మహిళతో కన్నీళ్లు పెట్టించడం సరికాదన్నారు. ఆమె తిరిగి పదవీ బాధ్యతలు చేపట్టే వరకు చేనేత వర్గాల చైతన్యవేదిక తరపున పోరాటం చేస్తామన్నారు.

బాగ్‌లింగంపల్లిలో పోకిరీల బెడద



ఎంఐజీ వద్ద పార్క్ చేసిన కారు అద్దాలను ధ్వంసం చేసిన దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బాగ్‌లింగంపల్లిలోని పలు ప్రాంతాల్లో పోకిరీల బెడద పెరిగిపోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్ధరాత్రి వేళలో ద్విచక్ర వాహనాల నుంచి పెట్రోల్, బ్యాటరీలు దొంగలించడంతో పాటు పార్క్ చేసిన కారు అద్దాలను ధ్వంసం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మదర్ డైరీ, సుందరయ్య పార్కు, ఎంఐజీ, ఎల్ఐజీ, అంబేడ్కర్ కళాశాల, అచ్చయ్యనగర్ తదితర ప్రాంతాల్లో పోకిరీల బెడద పెరిగిపోయిందని ప్రజలు వాపోతున్నారు. మందుబాబులు సైతం తిష్టవేస్తున్నా పోలీసులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులు సరైన నిఘాను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై అనేక సార్లు ఫిర్యాదులు చేసినా పోలీసులు స్పందించడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్

ముషీరాబాద్: అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు జాప్యం చేయకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. డివిజన్‌లోని గంగపుత్రకాలనీలోని బ్లూబర్డ్స్ హై స్కూల్ నుంచి కాకతీయ హైస్కూల్ వరకు స్పీడ్ బ్రేక్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ సుప్రియనవీన్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కూల్ జోన్ ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేక్‌లు తప్పనిసరి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణపనులను త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. టీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, సీనియర్ నాయకులు సోమన్, ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శివముదిరాజ్, గోరఖ్‌నాథ్, వెంకటేష్, బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ నవీన్‌గౌడ్ తదితరులున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

అంబర్‌పేట: బీజేపీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం రాత్రి బాగ్‌అంబర్‌పేటలోని ఆయన నివాసంలో కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. పలువురు పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి వెళ్లి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.



వెంకట్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నేతలు